**F.No.1/ICOP/ROB(HYD)/2019-20**
Government of India
Ministry of Information and Broadcasting
Regional Outreach Bureau
Hyderabad
*****

**Sub: Submission of details of activities organized on EBSB – Reg.,**

Kindly find below the details of activities organized on Ek Bharat Shrestha Bharat in respect of ROB, Hyderabad:

1. Comprehensive Report in 200 words:

FOB, Nalgonda in Telangana region observed "Rashtriya Ekta Diwas" on 31st October, 2019 and organized 01 Special Outreach Programme on Ek Bharat Shresta Bharat on 31.10.2019. In addition to the above FOB, Nalgonda organized 01 SOP on 19.12.2019 at Kamepally, Khammam district and 01 ICOP at Bhadrachalam on 13.02.2020. As part of the ICOPs – FOB, Nalgonda conducted rallies, essay writing, quiz, Well Baby Show, patriotic songs and Rangoli competitions, cultural programmes and highlighted the theme.

FOB, Nizamabad in Telangana region observed "Rashtriya Ekta Diwas" on 31st October, 2019 and organized 01 Special Outreach Programme on Ek Bharat Shresta Bharat on 31.10.2019 at Birkoor village, Kamareddy district. In addition to the above FOB, Nizamabad organized 01 SOP on 20.12.2019 at Nizamsagar, Kamareddy district and 02 ICOPs at Dharpally, Nizamabad district on 10.01.2020 and at KB Asifabad on 12.02.2020. As part of the ICOPs – FOB, Nizamabad conducted rallies, essay writing, quiz, Well Baby Show, patriotic songs and Rangoli competitions, cultural programmes and highlighted the theme.

| ROB/FOB | Type of Programme | No. of programmes organized | Venue of programme | Date | VIPs participation |
|---|---|---|---|---|---|
| 1.FOB, Nalgonda | SOP | 1 | Stadium, Tangadipally, Choutuppalmandal, YadadriBhongirdist | 31.10.2019 | Shri Rakeshrao, MPDO, Sri Satyam, Sarpanch, Pantangi, Sri Sanjay Kumar Sahu, PED, Dr MMR College |
| 2.FOB, Nalgonda | SOP | 1 | Kamepally, Khammam dist., | 19.12.2019 | SmtBanothHaripriya Nayak, MLA, Yellandu Sri Banoth Venkata Praveen Kumar Nayak, ZPTC and others |
| 3. FOB, Nalgonda | ICOP | 1 | Bhadrachalam | 13.02.2020 | Shri Nagorao, Addl PO, ITDA |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 4. FOB, Nizamabad | SOP | 1 | Birkoor village, Kamareddy district | 31.10.2019 | Shri Tilakeshwari Ravi, MPP President, Sri S. Srinivas, ZPTC Member, Shri Bhoja Rao, MPDO and others participated. |
| 5. FOB, Nizamabad | SOP | 1 | Nizamsagar, Kamareddy district | 20.12.2019 | SmtP.Jyothi, MPP, SmtPitlaAnasuya, Sarpanch, Shri Ch. Sekhar Babu, Principal, Shri Roopender Singh, Vice Principal and others |
| 6.FOB, Nizamabad | ICOP | 1 | Dharpally, Nizamabad | 10.01.2020 | Smt. Sarika H Reddy, MPP, Shri A. Pedda Balraj, Sarpanch, etc., |
| 7. FOB, Nizamabad | ICOP | 1 | KB Asifabad | 12.02.2020 | Shri AthramSakku, Hon'ble MLA |

2. Photographs:-










FOB, Nizamabad organized ICOP on EBSB at KB-Asifabad, Telangana on 12.02.2020. Shri AthramSakku, Hon'ble MLA participated as chief guest.






FOB, Nalgonda organized SOP on Rashtriya Ekta Diwas at Tangadipally, YadadriBhongiri District on 31.10.2019.











FOB, Nizamabad organized SOP on Rashtriya Ekta Diwas at Birkoor, Kamareddy district, Telangana on 31.10.2019 on the occasion of Birth Anniversary of Sardar Vallabhbhai Patel.

3. Press clippings:

నమస్తే తెలంగాణ





మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు

- ఐదేళ్లలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలి
- ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- జిల్లా కేంద్రంలో 'మిషన్ ఇంద్రధనుష్ 2.0'

# విద్యాభివృద్ధికి కృషిచేయాలి



హాజరైన ప్రజలు, విద్యార్థులు

**ఆసిఫాబాద్, నమస్తే తెలంగాణ :** ప్రతి ఒక్కరూ తమవంతుగా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన 'మిషన్ ఇంద్రధనుష్ 2.0' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తేనే సత్ఫలితాలువస్తాయన్నారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న 'స్వచ్ఛభారత్ అభియాన్', 'పల్లెప్రగతి' కార్యక్రమాల్లో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. 'మిషన్ ఇంద్రధనుష్' కార్యక్రమంలో భాగంగా 5 ఏళ్లలోపు పిల్లలకు టీకాలు సకాలంలో వేయించాలని సూచించారు. వెనుకబడిన జిల్లాలో ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, ఆరోగ్య పథకాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్, జిల్లా వైద్యాధికారి కుమ్రం బాలు, డీడబ్ల్యూవో సావిత్రి, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ అవుట్‌రోల్ బ్యూరో శ్రీనివాస్, ఏపీడీ రామకృష్ణ, సీడీపీవో చంద్రకళ, సఖీ కేంద్రం అధికారి సౌజన్య, ఏపీఎం శ్రీనివాస్, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నమస్కారాల్లో గో
శ్యామల, జీ శ్రీహిత నోబెల్
చుకున్నారు. వీరు ఉదయం
6 గంటల దాకా ఏకదాటి
దంతో ఈ పురస్కారం అం
ప్రచార సమితి రాష్ట్ర అధ్యక్షుడ

'పల్లె ప్రగతి' పనులు



# ప్రభుత్వ పథకాలపై అవగాహన ఉండాలి

- ఎమ్మెల్యే ఆత్రం సక్కు

ఆసిఫాబాద్‌అర్బన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండడంతో పాటు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు సూచించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ఫీల్డ్ ఔట్‌రీచ్ బ్యూరో నిజామాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 'మిషన్ ఇంద్రధనుష్ 2.0', ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నాయని తెలిపారు. అలాంటి పథకాలను ప్రజలు అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకున్నప్పుడే సార్థకం అవుతుందన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని కేంద్ర ప్రభుత్వం 'మిషన్ ఇంద్రధనుష్ 2.0'కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని, ప్రతిఒక్కరికీ టీకాలు వేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నట్లు వివరించారు. అంతకు ముందు డీఎంహెచ్‌వో కుమురం బాలు మాట్లాడుతూ 'మిషన్ ఇంద్రధనుష్ 2.0'కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఐదేళ్లలోపు చిన్నారులకు టీకాలు వేసేలా చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ అంశంపై విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మిషన్ ఇంద్రధనుష్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి సావిత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపీడీ రామకృష్ణ, నిర్వాహకులు శ్రీనివాస రావ్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రమీల, సఖీ నిర్వాహకులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థులు




మాట్లాడుతున్న ఎమ్మెల్యే సక్కు

# ఘనంగా జాతీయ సమైక్యతా దివస్

- వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి
- పలు చోట్ల విద్యార్థులచే ర్యాలీలు




బీర్కూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

**బీర్కూర్ :** దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని నిజామాబాద్ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీనివాస్‌రావ్ అన్నారు. గురువారం సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకొని బీర్కూర్ జీపీ ఆవరణలో సర్పంచ్ అవారి స్వప్న అధ్యక్షతన జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎంపీపీ తిలకేశ్వర్ రఘు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రపంచంలోనే భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.

**విద్యార్థుల ర్యాలీ**

జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐకేపీ సభ్యులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గాంధీచౌక్ మీదుగా కామప్ప చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బరువు సక్రమంగా ఉన్న చిన్నారులతో వెల్ బేబీషో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు సందీప్, ఎంపీడీవో భోజారావ్, ఏపీఎమ్ గంగాధర్, ఐసీడీఎస్ సైపర్‌వైజర్ కళావతి, అవారి గంగారాం, నాయకులు మున్నాన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నిజాంసాగర్ :** మండలంలోని ఒడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు జవహర్ నవోదయ విద్యార్థులు గురువారం జాతీయ ఐక్యత దివాస్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తాల్లో ఐక్యత దివాస్ ప్రతిజ్ఞ చేశారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్, ఎఅర్‌టీలు సునీల్, చిన్నసాయులు, విద్యావలంటీర్లు రవికిరణ్, అఖిలారెడ్డి, రాజశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పిట్లం :** మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ రాజ్ మాట్లాడారు. నాయకులు శ్రీనివాస్‌రావు, బాబు, లాల్ సింగ్, బొమ్మల సతీష్,నగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బాన్సువాడ రూరల్:** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా ఇంకా ఎన్నో స్వతంత్ర రాజ్యాలు, సంస్థానాలు ఉండగా వాటిన్నింటిని స్వతంత్ర భారత్‌లో విలీనం చేసిన ధీశాలి సర్దార్ వల్లాభాయ్ పటేల్ అని బోర్లం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ అన్నారు. గురువారం పాఠశాలలో సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే ఇబ్రాహింపేట్ తండాలోనూ సర్పంచ్ పీర్‌సింగ్ ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.



పిట్లంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు



బోర్లం హైస్కూల్‌లో ..



ఇబ్రహీంపేట్ తండాలో..



బీర్కూర్‌లో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సాక్షి Fri, 01 November 2019
https://epaper.sakshi.com/c/45251567

# యువతలో దేశ భక్తి భావాలను పెంపొందించాలి

- కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు




సమావేశంలో మాట్లాడుతున్న ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు

**బీర్కూర్, అక్టోబరు 31 :** దేశ యువతలో దేశ భక్తి భావాలను పెంపొందించాలని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీనివాస రావు పిలుపుని చ్చారు. గురువారం ఉక్కు మనిషి సర్ధార్ వల్లాభాయ్‌పటేల్ 144వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్థార్ వల్లాభాయ్‌పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమ బాధ్యతను గుర్తు ఎరిగి జాతి నిర్మాణంలో భాగస్వాములుకావాలన్నారు.ఉక్కుమనిషి సర్ధార్ వల్లాభాయ్ పటేల్ కృషిమూ లంగా దేశంలోని 565 సంస్థానాలు స్వతంత్ర్య భారతదేశంలో విలీనం అయ్యాయన్నారు. సర్ధార్‌జీ దేశం కోసం కన్న కలలు సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ బా. ధ్యతగా మెలుగు తూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు.అంతకు ముందు గ్రామంలో జాతీయ ఏక్తా దివస్ సందర్భంగా భారీ ర్యాలీని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఎంపీ డీవో భోజారావు, ఎంపీపీ రఘు, ఎంపీటీసీ సం దీప్, ఏపీఎం గంగాధర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కళావతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ముబీనా, వివిధ శాఖల అధికా రులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 01 November 2019
https://epaper.andhrajyothy.com/c/45255312

ఈనాడు
epaper.eenadu.net

# పేద ప్రజలకు వరం కేంద్ర పథకాలు

**బీర్కూర్, న్యూస్‌టుడే:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు వరమని జిల్లా క్షేత్ర ప్రచార అధికారి శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం కేంద్ర పథకాలపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన మంత్రి జనధన్ యోజన, సురక్ష బీమా, ఆయుష్మాన్ భారత్, అటల్ పెన్షన్, ముద్ర యోజన, స్వచ్ఛభారత్, ప్లాస్టిక్ నిషేధం, జలశక్తి అభియాన్, తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తిలకేశ్వరి రఘు, సర్పంచి స్వప్నకుమారి, ఎంపీటీసీ సభ్యుడు సందీప్, ఏపీఎం గంగాధర్‌యాదవ్ పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న జిల్లా క్షేత్ర ప్రచార అధికారి శ్రీనివాస్‌రావు

Date : 01/11/2019 EditionName : TELANGANA ( KAMAREDDY, BANSWADA ) PageNo : Page 05